# విద్య, రైతు కమిషన్లు ఏర్పాటుచేస్తాం

- కౌలు రైతుల రక్షణకు చట్టం తెస్తాం
- పంటల బీమా అమలుచేస్తాం
- పౌర సమాజం ప్రతినిధులతో భేటీలో సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, మార్చి 1 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో కొత్తగా రైతు కమిషన్, ఎడ్యుకేషన్ కమిషన్ ఏర్పాటుచేయాలని యోచిస్తున్నట్టు సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. సచివాలయంలో శుక్రవారం ఆయన తన చాంబర్‌లో ప్రొఫెసర్లు హరగోపాల్, కోదండరాం, విశ్వేశ్వర్‌రావు, రమామేల్కొటే, రియాజ్, పురుషోత్తమ్‌తోపాటు యోగేంద్రయాదవ్, గాదె ఇన్నయ్య తదితర పౌర సమాజం ప్రతినిధులతో సమావేశమయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత తీసుకున్న చర్యలను సీఎం వారికి వివరించారు. త్వరలో రైతు కమిషన్, ఎడ్యుకేషన్ కమిషన్‌ను ఏర్పాటు చేయబోతున్నట్టు చెప్పారు. విద్యా విధానం ఎలా ఉండాలో ఎడ్యుకేషన్ కమిషన్ నిర్ణయిస్తుందని తెలిపారు. పంటల బీమా పథకాన్ని అమలుచేస్తామని, కౌలు రైతు రక్షణకు చట్టం తేవాలని యోచిస్తున్నట్టు వివరించారు. పెట్టుబడి సాయం ఎవరికి ఇవ్వాలనే దానిపై విస్తృత చర్చ జరగాలని కోరుతున్నామని సీఎం అభిప్రాయపడ్డారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులాలను 25 ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ క్యాంపస్‌లో ఏర్పాటు చేయబోతున్నామని, పైలట్ ప్రాజెక్టుగా కొడంగల్‌లో ఏర్పాటుచేస్తున్నామని వివరించారు. యూపీఎస్సీ తరహాలో టీఎస్‌పీఎస్సీ ద్వారా నియామకాలు చేపడతామని వెల్లడించారు. సమావేశంలో ఎమ్మెల్సీ బొమ్మ మహేశ్‌కుమార్‌గౌడ్ పాల్గొన్నారు.

# పౌర సమాజం ఢిల్లీదా? తెలంగాణదా?

- సచివాలయంతో దీపాదాస్ మున్షీకి సంబంధమేమిటి?
- అధికారిక భేటీలో ఏ హోదాతో పాల్గొంటున్నారు?
- రేవంత్‌పై అపనమ్మకంతోనే హాజరవుతున్నారా?

హైదరాబాద్, మార్చి 1 (నమస్తే తెలంగాణ): తెలంగాణ పౌర సమాజానికి చెందిన పలువురు ప్రముఖులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సచివాలయంలో శుక్రవారం నిర్వహించిన అధికారిక సమావేశంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్‌మున్షీ పాల్గొనడం వివాదాస్పదమైంది. రాష్ట్రానికి సంబంధం లేని, ఎలాంటి అధికారిక హోదా లేని వ్యక్తిని సమావేశానికి ఎలా అనుమతించారనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఇది రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాలపై ఢిల్లీ పెద్దల పెత్తనానికి నిదర్శనమనే విమర్శలు వినిపిస్తున్నాయి. తెలంగాణకు చెందిన ప్రముఖులతో నిర్వహించిన సమావేశంలో దీపాదాస్‌మున్షీ కూర్చోవడంతో 'ఇది తెలంగాణ పౌర సమాజంతో భేటీనా? ఢిల్లీ పౌర సమాజంతో భేటీనా?' అనే సెటైర్లు పేలుతున్నాయి. మరోవైపు ఈ వ్యవహారంపై ఆ పార్టీ సీనియర్ నేతల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. ముఖ్యమంత్రి ఎవరితో సమావేశమవుతున్నారు? ఏం మాట్లాడుతున్నారు? అనే అంశాలపై ఢిల్లీ కాంగ్రెస్ అధిష్ఠానం కన్నేసి ఉంచిందని, రేవంత్‌రెడ్డిని పూర్తిస్థాయిలో విశ్వసించడంలేదనే చర్చ నడుస్తున్నది. రేవంత్‌రెడ్డి కదలికలు, కార్యకలాపాలపై ఢిల్లీ అధిష్ఠానం ఎప్పటికప్పుడు కన్నేసి ఉంచిందని చెప్తున్నారు.

# ఎలివేటెడ్ కారిడార్లకు లైన్‌క్లియర్

- రక్షణ శాఖ భూకేటాయింపునకు కేంద్రం అనుమతి
- హైదరాబాద్ రామగుండం, నాగ్‌పూర్ హైవే రూట్ క్లియర్
- ఉత్తర తెలంగాణకూ రవాణా సదుపాయాల విస్తరణ
- కేంద్ర రక్షణశాఖ మంత్రికి సీఎం రేవంత్‌రెడ్డి కృతజ్ఞతలు
- ఫలించిన గత బీఆర్‌ఎస్ సర్కారు పోరాటం



హైదరాబాద్, మార్చి 1 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్-కరీంనగర్ రాజీవ్ రహదారితోపాటు హైదరాబాద్-నాగ్‌పూర్ జాతీయ రహదారిపై ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి కేంద్ర రక్షణ శాఖ అనుమతి ఇచ్చింది. హైదరాబాద్‌లోని రక్షణ శాఖ భూముల మీదుగా ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి మార్గం సుగమమైంది. జనవరి 5న సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీలో కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌ను కలిసి రక్షణ భూముల మీదుగా ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి అనుమతించాలని లేఖ అందజేశారు. వీటి నిర్మాణానికి శుక్రవారం ఉదయం అనుమతులు జారీ చేసింది. హైదరాబాద్ నగరాభివృద్ధికి అత్యంత కీలకమైన ఈ కారిడార్ల నిర్మాణానికి అనుమతించినందుకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రధాని మోదీకి, కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌కు, ఆ శాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. హైదరాబాద్ నుంచి కరీంనగర్-రామగుండంను కలిపే రాజీవ్ రహదారిలో ప్యారడైజ్ జంక్షన్ నుంచి అవుటర్ రింగు రోడ్డు జంక్షన్ వరకు ఆరు లేన్ల ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం, ఎంట్రీ, ఎగ్జిట్ ర్యాంపుల నిర్మాణానికి మొత్తంగా 11.30 కిలోమీటర్ల కారిడార్ నిర్మాణానికి 83 ఎకరాల భూమి అవసరమని రక్షణ శాఖ మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. నాగ్‌పూర్ హైవే (ఎన్‌హెచ్ -44)పై కండ్లకోయ సమీపంలోని ప్యారడైజ్ జంక్షన్ నుంచి అవుటర్ రింగ్ రోడ్డు వరకు ఎలివేటెడ్ కారిడార్ మొత్తంగా 18.30 కిలోమీటర్ల మేర ప్రతిపాదించామని, అందులో 12.68 కిలోమీటర్ల మేర ఆరులేన్ల ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి, నాలుగు ప్రాంతాల్లో ఎగ్జిట్, ఎంట్రీలకు, భవిష్యత్తులో డబుల్ డెక్కర్ (మెట్రో కోసం) కారిడార్, ఇతర నిర్మాణాలకు మొత్తంగా 56 ఎకరాల రక్షణ శాఖ భూములు బదిలీ చేయాలని రక్షణశాఖ మంత్రిని కోరారు. కేంద్రం ఇచ్చిన అనుమతులతో ఉత్తర తెలంగాణ దిశగా రవాణా మార్గాల అభివృద్ధికి మార్గం సుగమమైంది. అటు నిజామాబాద్, ఆదిలాబాద్, ఇటు కరీంనగర్ రామగుండం వెళ్లేందుకు సికింద్రాబాద్ ఏరియాలోని అత్యంత ఇబ్బందికరంగా మారిన ట్రాఫిక్ సమస్య తొలిగిపోనున్నది. హైదరాబాద్ నుంచి శామీర్‌పేట, హైదరాబాద్ నుంచి కండ్లకోయ వరకు ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణంతో గ్రేటర్ సిటీ ఉత్తర దిశగా అభివృద్ధి పరుగులు తీయనున్నది. దీంతో జాతీయ రహదారుల విస్తరణకు సంబంధించి అడ్డంకిగా మారిన రక్షణ శాఖ భూముల అడ్డంకులు తొలిగిపోయాయి.

### ఎట్టకేలకు దిగొచ్చిన రక్షణ శాఖ

*కంటోన్మెంట్, మార్చి 1: సికింద్రాబాద్ ప్రాంతంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేసిన కృషి నేడు ఫలితాలను ఇస్తున్నది. పదేండ్లుగా కేంద్రంతో బీఆర్‌ఎస్ చేసిన పోరాటం ఎట్టకేలకు విజయవంతమైంది. పట్టువదలని విక్రమార్కుడిలా మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్ చేసిన పోరుకు రక్షణ శాఖ దిగొచ్చింది. కంటోన్మెంట్ పరిధిలోని రాజీవ్ రహదారి, 44వ జాతీయ రహదారిలో స్కైవేల నిర్మాణానికి నిరుడు జూలై 31న జరిగిన క్యాబినెట్ సమావేశంలో గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ నిర్ణయానికి రక్షణ శాఖ తాజాగా ఆమోదం తెలిపింది. ఆ మార్గాలలోని రక్షణశాఖ స్థలాలను కేటాయించాలని గత ప్రభుత్వం పదేండ్లుగా కేంద్రాన్ని కోరుతూ వచ్చింది. ఎట్టకేలకు దీనిపై సానుకూలంగా స్పందించిన రక్షణశాఖ ఆయా రహదారుల్లో తన ఆధీనంలో ఉన్న 33 ఎకరాలను గతంలోనే కేటాయించగా, తాజాగా మరో 150 ఎకరాలను కేటాయిస్తూ శుక్రవారం ఆమోదం తెలిపిందని కంటోన్మెంట్ బోర్డు సీఈవో మధుకర్‌నాయక్ వెల్లడించారు. రక్షణ శాఖ నుంచి భూసేకరణలో వచ్చిన అడ్డంకులతో ఈ పనులు ఆదిలోనే ఆగిపోయాయి. అయితే అప్పటి రాష్ట్ర మంత్రి కేటీఆర్, కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌తో ఢిల్లీలో పలుమార్లు సమావేశమై సమస్యను వివరించడంతో కేంద్ర రక్షణశాఖ ఇప్పటికి మేల్కొనడంతో కంటోన్మెంట్ వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.*



సచివాలయంలో సీఎం రేవంత్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న మీడియా ప్రతినిధులు

# అర్హులైన జర్నలిస్టులందరికీ ఇంటి స్థలాలు

## జేఎన్‌జే సభ్యులకు సీఎం రేవంత్ రెడ్డి హామీ

హైదరాబాద్, మార్చి 1 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో అర్హులైన జర్నలిస్టులందరికీ ఇంటి స్థలాలు కేటాయిస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. శుక్రవారం సాయంత్రం సచివాలయంలో జవహర్‌లాల్ నెహ్రూ జర్నలిస్టుల హౌజింగ్ సొసైటీ (జేఎన్‌జే)లో సభ్యులైన అన్ని పత్రికల, టీవీ మీడియాకు చెందిన ప్రధాన ప్రతినిధులు ముఖ్యమంత్రిని కలిశారు. జేఎన్‌జేకు ఇండ్ల స్థలాల అప్పగింత ప్రక్రియ వంద రోజుల్లోపు మొదలుపెడతామన్న హామీని అమలు చేసినందుకు వారు సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. ఇండ్ల స్థలాల అప్పగింతపై రెవెన్యూ శాఖమంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డితో జేఎన్‌జే ప్రతినిధులు చర్చించి.. ప్రణాళికతో తన దగ్గరకొస్తే వెంటనే సంతకం చేస్తానని సీఎం వారికి హామీ ఇచ్చారు. రాష్ట్రంలో ఏ సంస్థకు నామినేటెడ్ చైర్మన్‌ను నియమించకుండా, కేవలం మీడియా అకాడమీకే చైర్మన్‌ను నియమించడాన్ని బట్టి తమ ప్రభుత్వం జర్నలిస్టులకు ఎంత ప్రాధాన్యం ఇస్తుందో అర్థం చేసుకోవాలని చెప్పారు. అర్హులైన మిగిలిన జర్నలిస్టులకు కూడా స్థలాలు ఇచ్చే విషయంలో కూడా మీడియా అకాడమీతో చర్చించి కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. వీరికి కూడా స్థలాలు ఇస్తామని స్పష్టంచేశారు. జర్నలిస్టుల ఆరోగ్యభద్రతా కార్డులతోపాటు ఇతర సమస్యలపై కూడా దృష్టిసారించామని తెలిపారు. కాగా, సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలకు అనుగుణంగా వెంటనే నిర్ణయం తీసుకొంటామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీనిచ్చారు.

# దుర్గం చెరువు ఆక్రమణలను తొలగించండి

- ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం

హైదరాబాద్, మార్చి 1 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్ దుర్గం చెరువు లో ఆక్రమణలను తొలగించాలని రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. చెరువులోకి రసాయన వ్యర్థాలు చేరకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని, చెరువు పరిరక్షణ కోసం నిపుణుల కమిటీ సమర్పించిన సత్వర ప్రణాళికను అమలుచేయాలని ఆదేశించింది. ఈ మేరకు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ జే అనిల్‌కుమార్‌తో కూడిన ద్విసభ్య ధర్మాసనం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. దుర్గం చెరువులో కాలుష్యంతో చేపలు మరణించి నీటిపై తేలుతున్నాయంటూ పత్రికల్లో వచ్చిన వార్తలను హైకోర్టు సుమోటోగా తీసుకొన్నది.

# పార్టీకి వెళ్లా.. డ్రగ్స్ తీసుకోలేదు

- పోలీసుల విచారణలో క్రిష్ వివరణ
- హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు
- వైద్య పరీక్షల కోసం నమూనాల సేకరణ



హైదరాబాద్, మార్చి 1 (నమస్తే తెలంగాణ)/శేరిలింగంపల్లి: ర్యాడిసన్ బ్లూ డ్రగ్స్ పార్టీ కేసులో నిందితుడిగా ఉన్న సినీ దర్శకుడు క్రిష్ గచ్చిబౌలి పోలీసుల విచారణకు శుక్రవారం హాజరయ్యారు. పరీక్షల కోసం అతడి నుంచి నమూనాలు సేకరించి ల్యాబ్‌కు తరలించిన పోలీసులు ఫలితాల కోసం ఎదురు చూస్తున్నారు. తాను పార్టీకి హాజరైన మాట వాస్తవమేనని, డ్రగ్స్ మాత్రం తీసుకోలేదని చెప్పినట్టు తెలిసింది. డ్రగ్స్ పార్టీ నిర్వహించిన వివేకానంద, టాలీవుడ్ నిర్మాత కేదారినాథ్, వ్యాపారవేత్త నిర్భయ్, డ్రగ్స్ సరఫరాదారులు అబ్బాస్ అలీ జాఫ్రీ, మీర్జా వహీద్, వివేకానంద డ్రైవర్ ప్రవీణ్‌లను పోలీసులు అరెస్టు చేయగా, నటి లిషీ గణేశా, యూట్యూబర్ శ్వేత, సందీప్, నీల్ పరారీలో ఉన్నారు. కాగా డ్రగ్స్ సరఫరా చేసిన అబ్బాస్ పాతబస్తీకి చెందిన మీర్జా వహీద్ వద్ద కొనుగోలు చేసినట్టు విచారణలో వెల్లడించడంతో మీర్జా వహీద్‌ను సైతం పోలీసులు అరెస్టు చేసి విచారించారు.

**ముందస్తు బెయిల్ ఇవ్వండి: దర్శకుడు క్రిష్**

ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని డ్రగ్స్ కేసులో నిందితుడు సినీ దర్శకుడు క్రిష్ హైకోర్టును ఆశ్రయించడంతో జస్టిస్ జీ రాధారాణి శుక్రవారం విచారణ చేపట్టారు. మొదటి నిందితుడు జీ వివేకానంద ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా పిటిషనర్‌పై తప్పుడు కేసు పెట్టారని, ప్రధాన నిందితుడికి రిమాండ్ విధించేందుకు కింది కోర్టు నిరాకరించిందని క్రిష్ తరఫు న్యాయవాది హైకోర్టుకు తెలిపారు. పోలీసుల వివరణ నిమిత్తం విచారణ ఈ నెల 4కి వాయిదా పడింది.


**THE FEDERAL BANK LIMITED**
**Regd. Office: Aluva, Kerala.**
ZONAL OFFICE: 1st Floor, Halcyon Complex, No.9, St Marks Road, Bangalore-560 001.
e-mail: bgrr-cpc@federalbank.co.in Phone: 080-22074610/604/613/624/625 Web: www.federalbank.co.in

BGRR/Online Auction/2023-24 — PUBLIC NOTICE GOLD AUCTION — 29/02/2024

Notice is hereby given to the public in general and the account holders in particular that e-auction of the pledged gold ornaments in the below mentioned account/s will be conducted by Federal Bank Ltd, on 15.03.2024 through online portal, https://gold.samil.in Interested buyers may log on to the auction portal or contact the Bank at contact@federalbank.co.in for further information. In case e-auction is not materialised for any reason on the date mentioned above, with respect any or all items of the pledged ornaments, Bank shall be conducting private sale of the items on any subsequent date/s without further notice.

**Br. Telangana/Kukatpally :-** 15696800042796,15696800047696,15696800049577,15696800049759,15696800050096,15696800050187,15696800050609,15696800054205,15696800055582,15696800056655,15696800056838,15696800057489,15696800057752,15696800058701,15696800059337,15696800060616,15696800061028,15696800061713,15696800061937,15696800063453,15696800064865,15696800065003,15696800066001.
**Br. Telangana/Karimnagar :-** 23086800015176,23086800016166,23086800016695,23086800017123. **Br. Telangana/L B NAGAR :-** 16726800011084.
**Br. Telangana/Lakadi Ka Pul :-** 13326800050407,13326800051058,13326800051645,13326800051652,13326800051991,13326800052775.
**Br. Telangana/Madhapur :-** 15556800003513,15556800003679,15556800003687,15556800003992,15556800004032,15556800004081.
**Br. Telangana/Nizamabad :-** 23076800005483,23076800006242,23076800007687,23076800007711.
**Br. Telangana/Punjgutta:-** 14736800010566,14736800012638,14736800013511,14736800014162,14736800014493.
**Br. Telangana/Secunderabad:-** 13956800033043,13956800033894,13956800034835,13956800035667,13956800035840,13956800036103,13956800037333,13956800037366,13956800037424,13956800040279,13956800040741,13956800050666. **Br. Telangana/Vanasthalipuram :-** 19436800006251.
**Br. Telangana/Seri Lingampally:-** 16886100326697,16886800031928,16886800033395,16886800033536,16886800033882,16886800038071,16886800039491,16886800039582,16886800040663,16886800042404,16886800042438,16886800042503,16886800043501,16886800043634,16886800045431,16886800046587.
**Br. Telangana/Uppal Kalan:-** 15836800021677,15836800021982,15836800025504,15836800025769,15836800026064,15836800026924,15836800028656,15836800034704,15836800039406. **Br. Telangana/Warangal :-** 17566800012339,17566800013519,17566800013659.
**Br. Telangana/ECIL Cross Road:-** 16026800025543,16026800027424,16026800027911,16026800028679,16026800028703,16026800030659,16026800032259,16026800035427,16026800040559,16026800041144. **Br. Telangana/Malkajgiri :-** 16676800010141,16676800011180,16676800011495.
**Br. Telangana/Alkapur Township :-** 23256800016835,23256800019037,23256800019045,23256800019169,23256800020910.
**Br. Telangana/Malakpet :-** 18266800029495,18266800030303,18266800032101,18266800034875,18266800034941,18266800035856,18266800036169,18266800036185,18266800036664,18266800036680,18266800037019,18266800038116,18266800038991,18266800041557,18266800049519.

Bangalore 29-02-2024 — For The Federal Bank Ltd — Senior Vice President & Zonal Head



